**Namaste Telangana**

# యునానీలో 18 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఓకే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: యునానీ విభాగంలోని ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీలో గల 18 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ మంగళవారం అనుమతి ఇచ్చారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఈ ఖాళీలు భర్తీ చేయనున్నారు. జనరల్ విభాగంలో తొమ్మిది, మహిళల కోటాలో మరో తొమ్మిది ఖాళీలు ఉన్నాయి.